MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 4-06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మున్సిపాలిటీల్లో 'మాన్‌సూన్'

- వానాకాలం సమస్యలను అధిగమించేందుకు 100 రోజుల ప్రణాళిక
- నేటి నుంచి సెప్టెంబరు 10 వరకు యాక్షన్‌ప్లాన్ అమలు
- ప్రజారోగ్యం, పారిశుధ్యంపై మున్సిపల్ శాఖ ప్రత్యేక దృష్టి




**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** వానాకాలంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం మాన్‌సూన్ పేరిట వంద రోజుల ప్రణాళికను రూపొందించింది. ఈనెల 2వ తేదీ నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు అన్ని మున్సిపాలిటీల్లో మురుగు కాలువలు, నాలాలు, ఓపెన్, భూగర్భ డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ముఖ్యంగా ముంపు ప్రాంతాల్లో డ్రైనేజీలు శుభ్రం చేయడంతో పాటు పాడైపోయిన మ్యాన్‌హోళ్లను గుర్తించి మరమ్మతులు చేపట్టనున్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా ఆయా

మిగతా 2లో

# నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా..



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా చేస్తున్న ఓ ముఠా సభ్యులను శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మంగళవారం జరిగింది. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ వివరాలను మీడియాకు వివరించారు. నల్లకొండ జిల్లాకు చెందిన గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి డిగ్రీ పూర్తి చేసిన్నట్లు సర్టిఫికెటు కావాలని 2021 ఆగస్టు నెలలో బీఎన్‌రెడ్డి నగర్ హస్తినాపురం గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తిని కలువగా.. రూ.80వేలు తీసుకొని కేరళ రాష్టానికి చెందిన మరో వ్యక్తి సహకారంతో తమిళనాడు రాష్ట్రంలోని మధురై కామరాజ్ యూనివర్సిటీలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ 2015నుంచి 2018వరకు పూర్తి



# కారు దగ్ధం.. త్రుటిలో తప్పిన ప్రమాదం

శేరిలింగంపల్లి, జూన్ 3: నడుస్తున్న కారు లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే కారు ఆపి పక్కకు జరగగానే మంటలు పెద్దగా వ్యాపించి నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే కారు పూర్తిగా దగ్ధమైంది. సోమవారం రాత్రి రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకున్నది. టయోటా కామ్రిన్ హైబ్రీడ్ కారు బయోడైవర్సిటీ వైపు నుంచి గచ్చిబౌలికి వెళుతున్నది.సోమవారం రాత్రి సైబరాబాద్ కమిషనరేట్ సమీపంలోకి రాగానే ఇంజిన్ నుంచి పొగ రావడంతో ఆపి ఇద్దరు వ్యక్తులు కిందకు దిగారు. నిమిషాల వ్యవధిలోనే కారు పూర్తిగా కాలిపోయింది.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.

**క్రైమ్ మిర్రర్, చండూరు :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ చండూరు పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పందుల సత్యం గౌడ్ మాట్లాడుతూ కరోనా కాలం నుండి సుమారు నాలుగేళ్లుగా ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం తపిస్తున్న పేదల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోదీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, కల్లెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, పార్టీ ఉపాధ్యక్షులు పల్లెగోని చంద్రమౌళి, గండు శ్రీకాంత్ గౌడ్, పార్టీ కార్యదర్శి



బూతరాజు వేణు, కోశాధికారి మంచుకొండ సాగర్, మున్సిపల్ కార్యవర్గ సభ్యులు కారింగు రాజు, బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, చెరుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం బీసీ చైర్మన్ కు వినతి

**స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్**

**కూకట్ పల్లి, జూన్ 03 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదేశాల మేరకు స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు మంగళవారం ఆయన కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ బీసీ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో బీసీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యాచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్ల రాజు, పగడాల వెంకటేష్, పటేల్ యూత్ ఫోర్స్ కో ఆర్డినేటర్ లు జిల్ల అక్షయ్, తూము భరత్, ఉప్పు సిద్ధార్థ్, మద్దికుంట వరదేశ్, తదితరులు పాల్గొన్నారు.





## భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం : కస్పాటి పాండురంగారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతున్న భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కస్పాటి పాండురంగారెడ్డి అన్నారు. నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా నేటి నుంచి ఇరవై తారీఖు వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా బాచుపల్లి, దెబ్బడగూడలో కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్ రెడ్డి, కందుకూరు మండల తహసీల్దారు గోపాల్ తో యయంసి చైర్మన్, మాజీ జడ్పిటీసిలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణతో పాటు కలిసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కస్పాటి పాండురంగా రెడ్డి. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు వంటివి పెరిగి భూ సమస్యలతో రైతులు అవస్థలు పడ్డారని వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం తీసికు వచ్చిన ధరణి కారణంగా చాలా విషయాల్లో భూసమస్యలు అధికమై భూవివాదాలతో కొట్టుకుని చావాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. ధరణిలో తలెత్తిన సమస్యలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం సమస్యలు లేకుండా రికార్డులన్నీ సరళతరం చేసే లక్ష్యంతో ధరణి పోర్టల్ లో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు, ధరణి స్థానంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చిందని, భూభారతి ద్వారా భూముల పాలనను మరింత పారదర్శకత కోసం భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అహమ్మద్ జానీ, రాణా ప్రతాప్ రెడ్డి, కృష్ణ, మాజీ ఎంపిటిసి సరికొండ పాండు ఎకుల మహేందర్, సయ్యద్ అజీజ్, విష్ణువర్ధన్ రెడ్డి, డిల్లీ శ్రీధర్,బుక్క పాండురంగా రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ఇందిరమ్మ కమిటి సభ్యులు మలగల విజయ్ యుగంధర్ రెడ్డి, కత్తుల రాజశేఖర్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కత్తుల వెంకటేష్, మాజీ సర్పంచ్ లు ఆరోగ్య రెడ్డి, యాలల శ్రీనివాస్, మద్దెల రాములు, మజీ ఎంపిటి సభ్యుడు గుండాల సురేష్ పార్టీ నాయకులు శంకరయ్య యాదవ్ మద్దెల శ్రీశైలం, మంఖాల రాజు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో 'మాన్‌సూన్'

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు చేపడుతూ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళికను అమలు చేయడానికి అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది.

**ప్రజలకు ముందస్తు అవగాహన**

వంద రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. బస్తీలు, కాలనీలు, రహదారులు, ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో ప్రతీరోజు బ్లీచింగ్ చేయడం, ఫాగింగ్ చేయడం, చెరువుల్లో దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వా ద్రావణాన్ని స్ప్రే చేయనున్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు ముందుస్తుగా అవగాహన కల్పించనున్నారు.

**ఉమెన్ అమృత్‌మిత్ర 2.0...**

మున్సిపాలిటీలలో వన మహోత్సవానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయనున్నారు. ఈ మేరకు ఉమెన్ అమృత్‌మిత్ర 2.0 కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల్లో ప్రత్యేక ప్రదేశాన్ని గుర్తించి ఉమెన్ ఫర్ ట్రీ పేరిట మహిళలతో మొక్కలు నాటించి సంరక్షించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో పాటు మున్సిపాలిటీల్లోని అన్ని పార్కులు, ఇళ్ల వద్ద, చెరువు కట్టలు, వాకింగ్ ట్రాక్‌లు, శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, ప్రభుత్వ భవనాల వద్ద ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టనున్నారు.

## నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా..

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లుగా నకిలీ సర్టిఫికెట్ అందించాడు. నకిలీ సర్టిఫికెట్ ద్వారా యూఎస్ఏలోని వెబ్‌స్టార్ యూనివర్సిటీలో అడ్మిషన్ వచ్చింది. దీంతో 28-09-2023 తేదీన యూఎస్ఏకు వెళ్లి అక్కడ 15 నెలల పాటు చదువుకొని తిరిగి ఇండియాకు వచ్చాడు. తిరిగి చదువుకోవడం కోసం యూఎస్ఏకు వెళ్లగా అక్కడి ఎయిర్‌పోర్టు అధికారులు వెనక్కి పంపించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న అతడిపై అనుమానం వచ్చిన ఆర్‌జీఐఏ ఇమిగ్రేషన్ అధికారులు అతడి సర్టిఫికెట్లు పరిశీలించగా.. నకిలీవిగా గుర్తించారు. దీంతో నిందితుడిని శంషాబాద్ ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు హస్తినాపురం గ్రామానికి చెందిన అశోక్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ శ్రీధనలక్ష్మీ ఓవర్‌సిస్ ప్రైవేటు లిమిటెడ్(స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ) నడిపిస్తున్న వ్యక్తి కేరళకు చెందిన మరో వ్యక్తితో కలిసి నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి సర్టిఫికెట్ లక్ష రూపాయలకు అమ్ముతున్నట్లు గుర్తించారు. కేరళకు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందితుల నుంచి రూ.10లక్షల నగదుతో పాటు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, నకిలీ స్టాంపులు, బ్యాంకు ఖాతాలు మధురై యూనివర్సిటీకి చెందిన 13, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన నలుగురు వ్యక్తులకు పేర్లు ఉన్న నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# నర్సాపూర్ కోడి గుట్ట ప్రభుత్వ భూములు మాయం

- ఆదర్శ రైతు మాచునూరి శ్రీశైలం 12 గుంటల భూమి హాంఫట్
- భూమాత చట్టం ఉత్తదే అంటున్న శ్రీశైలం, నిజమైనదే తన భూమి ఎదని ప్రశ్న
- ప్రజా పాలనలో అన్ని ఉత్తమాటలే చెప్తుతారని ఈ సంఘటన ఋజువుచేసింది
- ప్రభుత్వ భూముల పై పర్యవేక్షణ చెయ్యని రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం
- తమ పరిధి కాదంటూ ఒకరి పై ఒకరు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు భూకాయింపు
- మరి అన్యాక్రాంతం అయిన కోడి గుట్ట భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయి
- 731 సర్వే నంబర్లో ఉన్న శ్రీశైలం 12 గుంటల భూమి ఎమైనట్టు
- కోడి గుట్ట భూములను, మాయమయిన శ్రీశైలం భూమిని కాపాడే వారెవరు
- కలెక్టర్ రాహుల్ రాజ్ స్పందించి ఆదర్శ రైతు భూమిని, కోడిగుట్ట భూములను రక్షించాలి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 03:** నర్సాపూర్ లో కోడిగుట్ట ప్రభుత్వ భూములను, అలాగే ఆదర్శ రైతు మాచునూరి శ్రీశైలం 12 గుంటల భూమిని ఏ దేగ తన్నుక పోయిందో ఎవరికి అర్థం అవడం లేదు. 40 ఏండ్లుగా కాస్తులో ఉన్న భూమి తనది కాదంటుంటే తానేమీ చెయ్యని నిత్సాహస్థితిలో ఉండిపోయాడు ఆదర్శ రైతు శ్రీశైలం. తాను 12 గుంటలలో పండించిన పంటకు తనకు అప్పటి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆదర్శ రైతు అవార్డు ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పుడు తన భూమికే ఎసరు వచ్చిందని వా పోయాడు. కాగ అదే తరహాలో కోడిగుట్ట భూములు కూడ అన్యాక్రాంతం అయ్యాయి. కోడి గుట్ట భూములు కొంత మంది కబ్జా దారులు అందినకాడికి కబ్జా చేసి బద్రంగా దాచుకున్నారు. ఈ ప్రభుత్వ భూములను రక్షించడానికి ఏ అధికారి కూడ ముందుకు రావడం లేదు. అందులో 731 సర్వేనంబర్ మొత్తం 200 ఎకరాలు ఉంటుందని అంచనా. ఈ రెండు వందల ఎకరాల భూమీని కొంత మంది రైతులకు పట్టాలు ఇచ్చింది ప్రభుత్వం. అయితే మిగతా భూమి మాత్రం అన్యాక్రాంతం అయ్యిందని స్థానికులు చెపుతున్నారు. కొంత మంది అక్రమంగా ఈ ప్రభుత్వ భూముల్లో కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇదే 731 సర్వే నంబర్ లొ శ్రీశైలం 40 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. అయినప్పటికీ ఆయన తన భూమిని కబ్జా చేశారని కోర్టు మెట్లు కూడ ఎక్కాడు. అయిన కూడ మాయం అయిన భూమి ఇంతవరకు శ్రీశైలం కి చిక్కనే లేదు. ప్రజా పాలనలో అన్ని ఉత్తమాటలు చెపుతారనే విషయం ఈ సంఘటన ద్వార తెలుస్తుంది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే మాయమయిన శ్రీశైలం కి 12 గుంటల భూమి ఎందుకు ఎందుకు వెతికి పెట్టడం లేదు. అలాగే అన్యాక్రాంతం అయిన వందలాది ఎకరాల కోడి గుట్ట భూములను ఎందుకు కాపాడం లేదు. ఇప్పటి కైనా సంబంధిత




అధికారులు అయినా, లేదా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక చొరవ తీసుకుని అన్యాక్రాంతం అవుతున్న కోడి గుట్ట భూములను కాపాడాలని నర్సాపూర్ ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆదర్శ రైతు శ్రీశైలం కి చెందిన, మాయమయిన తన 12 గుంటల భూమిని వెతికి పెట్టి తనకు అప్పగించాలని శ్రీశైలం కోరారు. లేదంటే తాను సంబంధిత రెవెన్యూ కార్యాలయం ముందు నిరాహారదీక్ష చేస్తానని చెప్పాడు.. ఆర్డీఓ మహిపాల్ వివరణ: నర్సాపూర్ కోడి గుట్ట భూముల గురించి అలాగే ఆదర్శ రైతు శ్రీశైలం కి చెందిన, మాయమయిన తన 12 గుంటల భూమి గురించి ఆర్డీఓ మహిపాల్ ని క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వివరణ కోరగా. ఇట్టి భూముల గురించి తన దృష్టికి రాలేదని అయినా సరే విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం

- వాగుపై వంతెన నిర్మాణ పనులకు కొలతల ప్రక్రియ ప్రారంభించిన ఆర్ అండ్ బి అధికారులు

**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి సంబంధించిన కొలతలు తీసే ప్రక్రియ ప్రారంభమైంది.మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు ఈ వంతెనను పూర్తి చేయడానికి ఆర్ అండ్ బి అధికారి డిఈ ప్రయత్నాలు చేస్తున్నారు.జనగాం నుండి సంస్థాన్ నారాయణ్‌పూర్ వెళ్ళే దారిలో ఉన్న వాగును దాటాలంటే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది.అదేవిధంగా వర్ష వచ్చింది అంటే వాగులో మురికి నీరు చేరి నీళ్లు నిలవడంతో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు ప్రయాణికులకు నానా తిప్పలు తప్పవు.గ్రామంలోని నాయకుల విద్యార్థుల,ప్రయాణికుల విజ్ఞప్తి మెరకు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ ఆదేశానుసారం ఆర్ అండ్ బి



డిఈ గ్రామ నాయకులతో కలిసి వంతెన నిర్మాణ పనులకు కొలతలు తీసే ప్రక్రియ ప్రారంభించారు.రెవెన్యూ అధికారులతో మాట్లాడి పక్క కొలతలో త్వరలో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు.వాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభం పనులు మొదలు పెట్టడంతో గ్రామస్తులు విద్యార్థులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు నియోజకవర్గ రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ కాలేక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,మంచాల దశరథ,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ డిపార్ట్మెంట్ ఎండి గౌతమ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం హౌసింగ్ డిపార్ట్మెంట్ ఎండి గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను సూచించారు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి ఇంటి నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సంగప్ప, హౌసింగ్ డిఇ హర్య నాయక్, ఎంపీడీవో వెంకట రాములు, పంచాయతీ కార్యదర్శి భారతమ్మ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మన పిల్లల్ని మన ఊరి బడిలో చేర్పిద్దాం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ బడిని కాపాడుకొని మన ఊరి పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడిలో చేర్పిద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామలింగయ్య మరియు గేర నరసింహా పిలుపునిచ్చారు.. మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థుల నమోదు ప్రచార జాత ను మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు.. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లితండ్రులపైన ఉందని తెలియజేశారు.. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందన్నారు . మునుగోడు మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిక్కుమల్ల రాములు, పెరిక నరసింహ,చండూరు ఘట్టుప్పల మండల బాధ్యులు సైదులు గంగాధర్ వెంకటేష్ లు పాల్గొన్నారు.






## భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...!

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!
- ఎర్రవల్లి,ఆలంపల్లిల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన కలెక్టర్...!

**క్రైమ్ మిర్రర్/జూన్ (3)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం వికారాబాద్ మండల,మున్సిపల్ పరిధిలోని ఎర్రవల్లి,ఆలంపల్లిలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు.సాదా బైనామా,పిఓపి,భూ విస్తీర్ణం లో మార్పులు,చేర్పులు,పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ సూచించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల నమోదు రిజిస్టర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం పెండ్లిమడుగు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి చెల్లింపులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్,ఆర్డిఓ వాసు చంద్ర ,తహసిల్దార్ లక్ష్మీనారాయణ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న దేవరకొండ ఆర్టీసీ స్వీపర్ ముత్తమ్మ...

**దేవరకొండ టౌన్ జూన్ 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ బస్ స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్లకు చెందిన సుబ్బారావు రూ.30 వేల విలువైన మొబైల్ ను పోగొట్టుకున్నాడు. ఆర్టీసీ బస్ స్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న ముత్తమ్మకు దొరకగా డిపో అధికారులకు అందజేసింది. అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విచారణ జరిపి మంగళవారం బాధితునికి డిపో కార్యాలయంలో మొబైల్ అందజేశారు. నిజాయితీ చాటుకున్న స్వీపర్ కు ఆర్టీసీ అధికారులు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ అధికారులకు, స్వీపర్ కు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.



# ఈనెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య

**భువనగిరి,జూన్ 03(క్రైమ్ మిర్రర్):** ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతును జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం, నమాత్ పల్లి, నందనం, బస్వాపురం, హన్మాపురం గ్రామాలలో సిపిఎం పార్టీ జిల్లా క్లాసులను జయప్రదం కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేపట్టడానికి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం ఈ క్లాసులను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సాగు, తాగునీరు సమస్యల పరిష్కారం చేయడంలో, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికీ అనేక మార్కెట్ యార్డులలో వరి ధాన్యం కొనుగోలును ఆలస్యం చేస్తున్నారని, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాలో డబ్బులు సక్రమంగా వేయడం లేదని వెంటనే విడుదల చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదని వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్లాసులలో గ్రామ, మండల, జిల్లా నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్దెపురం బాల్ నర్సింహ, బొల్లెపల్లి లీల, అనాజిపురం శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేష్, కడారి కృష్ణ, నమాత్ పల్లి శాఖ కార్యదర్శి జిట్టా అంజిరెడ్డి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దౌల్తాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

- అందరికీ అందుబాటులో ఉండే నేత హరీష్ రావు
- హత్నూర మండల 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ పాలసీ ల అందజేత
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 03:** హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ చౌరస్తాలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకల కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేకు కట్ చేసారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ ను కార్యకర్తలకు నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడు హరీష్ రావు, సామాన్యులతో అనునిత్యం ప్రజల వెంట ఉండే నాయకుడు, ఉద్యమ సమయంలో కేసీఆర్ కి కుడి భుజంగా ఉంటూ తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి నేటి వరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ అన్ని తానై పలు కార్యక్రమాలను విజయవంతం చేసేటువంటి నాయకుడు హరీష్ రావు అని అన్నారు. కెసిఆర్ కన్నకళలను నిజం చేసిన నాయకుడు హరీష్ రావు అని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణలోని పలు ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలన్న ఉద్దేశం తొ అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి హరీష్ రావు అని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి అందరి సమస్యలను క్షణాల్లో పరిష్కరిస్తూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి హరీష్ రావు అని అన్నారు. ఈ జన్మదినం సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రస్తుత కాలంలో అధికారం లేకున్నా ప్రతిపక్షంలో ఉండి ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలు తీర్చిదిద్దడానికి ఉద్యమించాలన్నారు. రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తిరిగి మూడు సంవత్సరాల తర్వాత కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నాయకత్వంలో మనమందరం ముందుకెళ్తూ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ సైనికులు లాగా కృషిచేసి పార్టీ విజయానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బి ఆర్ టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకరరావు ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా హత్నూర మండల బి ఆర్ ఎస్ పార్టీ 100 మంది కార్యకర్తలకు ఒక్కొక్కరికి 7 లక్షల 50వేల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీలను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ రావు, రామచంద్రారెడ్డి, వావిలాల నర్సింలు, నర్సింహారెడ్డి, దామోదర్ రెడ్డి, పండుగ రవి కుమార్, విరేష్ గౌడ్, మచ్చ నరేందర్, మాయిని శ్రీకాంత్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, కృష్ణ, సురేష్ గౌడ్, అర్జున్, మధు, సుధాకర్, శంకర్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, మహమ్మద్ రియాజ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ ఎడవెల్లి గ్రామాలలో సదస్సులు నిర్వహించగా ఎర్రపాడు లో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆర్డిఓ వేణుమాధవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు దరఖాస్తు చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. మంగళవారం జరిగిన



రెవెన్యూ సదస్సులో ఎర్రపాడు నుండి 104 దరఖాస్తులు ఎడవల్లి నుండి 107 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాస్ రావు, డీటి వంశీ రాజ్,ఆర్ఐ హాసన్ మహ్మద్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి చట్టయి-రైతుల చుట్టం

- భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.
- డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ

**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 03(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం నేటి నుండి 20 తారీకు వరకు 18 రోజులపాటు రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నారు. గుడిమల్కాపురం గ్రామంలో భూభారతి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందుగల బాలకృష్ణ మాట్లాడుతూ ధరణి పోర్టర్ లో పరిష్కారం కానీ సమస్యలను రెవిన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తు పెట్టుకోవాలని సమస్యలను గుర్తించి అధికారులు పరిష్కారము చేసే విధంగా కృషి జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా సాదా బైనామా కు పరిష్కారం చూపుతున్నారని భూ యజమానులు వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరనైనది. ధరణి స్థాన%శీ% లో కొత్త భూమి హక్కుల రికార్డు . హక్కుల రికార్డులలో తప్పుల తప్పుల సవరణ అవకాశము తెలంగాణ ప్రభుత్వం కల్పించడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని యావత్ తెలంగాణ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్ , డిసిసి కార్యదర్శి ముద్దంగుల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నె నర్సింహారెడ్డి, మన్నె శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి సుగుణమ్మ, మండల సెక్రెటరీ కురుమిద్ద గోపాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు సందీప్ గౌడ్, సయ్యద్ సాహెబ్,పల్లె నాగరాజు,ఏనుగు రఘుపతి రెడ్డి,చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత మైన విత్తనాలతో అధిక దిగుబడి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్,):** రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని విత్తటం ద్వారా అధిక దిగుబడులు పొందుతారని పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ అన్నారు.మంగళవారం తాళ్ల సింగారం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరి పెసర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోకూడదని, వ్యవసాయ శాఖ సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోకెవికె సైంటిస్ట్ రాములమ్మ మండల వ్యవసాయ అధికారి మురళి బాబు, గుగులోతు కృష్ణ నాయక్,మర్రు ప్రసాద్ రావు,బంటు బద్రి దారం రవి,పల్స లింగయ్య రామారావుతదితరులు పాల్గొన్నారు.




## కల్తీని అరికట్టాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతాంగం సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి వ్యవసాయ ప్రణాళిక లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. దీనితో రైతాంగం ఏ భూములలో ఏమీ పంటలు వేయాలో తెలియక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండటంతో రైతాంగం కొనుగోలు చేసి మోసపోతుంది. సంవత్సరంలో కనీసం ఐదు నుండి ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి నష్టపోతున్నారు. రైతాంగంకు కావలసిన విత్తనాలను 20 శాతం మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందజేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధారపడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని, కల్తీ విత్తనాలను అరికట్టాలని, విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధిపత్యమును అరికట్టాలని తెలియజేస్తున్నాం.2014 నుండి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణమాఫీలా ప్రకటనలు చేయడంతో బ్యాంకు లు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనకబడుతున్నాయి.కావున బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలు మొరపెట్టుకున్న బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. చిన్నా, సన్న కారు రైతులందరితోపాటు భూములు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులతో పాటు మొత్తం రైతంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నాము. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏ ఐ కె ఎం ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముప్పాని సుదర్శన్ రెడ్డి, మున్నా అశోక్ , గడ్డం శీను, గడ్డం పాపయ్య, చీమల సోమయ్య, కట్ల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామిని దర్శించుకున్న యేల్మెటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపాలిటీ బాలాపూర్ లోని శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటెస్టెంట్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి. బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహొూత్సవం ఘనంగా నిర్వహించడం శుభదాయకం సంతోషకరమని, గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించానని అధే విధంగ శ్రీ శ్రీ శ్రీ బీరప్ప పండుగను నిర్వహించుకుంటున్న బాలాపూర్ కురుమ సోదర సోదరీమణులకు యేల్మెటి అమరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శం...!

- గ్రామాల్లోని అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తన కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...!
- నాణ్యమైన విత్తన వ్యవసాయంతో లాభాలు గడించవచ్చు..!
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!

**క్రైమ్ మిర్రర్ / జూన్ (3) వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రానున్న రెండు,మూడేండ్లలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమ ఆశయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామ రైతువేదికలో 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని జ్యోతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని అభ్యుదయ రైతులకు జొన్న, వరి,కంది విత్తనాల కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనంతో వ్యవసాయంలో లాభాలు గడించవచ్చన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఒక్కో గ్రామంలో ఎంపిక చేయబడిన ముగ్గురు నుంచి ఐదుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల నుంచి ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు.ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు,సూచనలు ఇస్తారని



వెల్లడించారు.నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరలకు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,ఏడిఏ,గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,శంకర్ రాథోడ్,తాండూర్ వ్యవసాయ శాస్త్రవేత్త యమున,ఏఈఓలు రమాదేవి,ఆదిల్,మల్లేష్,పవన్ ఏఎంసి డైరెక్టర్ లింగం,కురుమ సంఘం మండల అధ్యక్షులు మల్లేశం,వివిధ గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం

- ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో దేవరకొండ పురపాలక సంఘం కార్యాచరణ...
- దేవరకొండ మునిసిపాలిటీ ప్రజలు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సహకరించగలరు...
- దేవరకొండ మున్సిపాలిటీ కమిషనర్ వై సుదర్శన్....

**దేవరకొండ టౌన్ జూన్ 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని 5వ వార్డు నందీశ్వర్ నగర్ లో మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ...... ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, వేరు చేసిన చెత్తను మున్సిపల్ స్వచ్ఛ ఆటోకు ఇవ్వాల్సిందిగా మరియు తడి చెత్త నుండి ఇంట్లోనే ఎరువును తయారు చేయడం. ప్లాస్టిక్ వాడకుండా బట్ట సంచులను వాడకం, పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారస్తులు మరియు దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ ఉన్నవాళ్లు ప్రతి సంవత్సరం చేసుకోవాల్సిందిగా అలాగే లేని వాళ్ళు కొత్తగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా తెలియజేయడం వంటి విషయాలపై అవగాహన కలిపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్



శంకర్ , సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్క నాయక్, వార్డు అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం

- ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో దేవరకొండ పురపాలక సంఘం కార్యాచరణ...
- దేవరకొండ మునిసిపాలిటీ ప్రజలు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సహకరించగలరు...
- దేవరకొండ మున్సిపాలిటీ కమిషనర్ వై సుదర్శన్....

**దేవరకొండ టౌన్ జూన్ 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి.....**వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని 5వ వార్డు నందీశ్వర్ నగర్ లో మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ...... ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం, వేరు చేసిన చెత్తను మున్సిపల్ స్వచ్ఛ ఆటోకు ఇవ్వాల్సిందిగా మరియు తడి చెత్త నుండి ఇంట్లోనే ఎరువును తయారు చేయడం. ప్లాస్టిక్ వాడకుండా బట్ట సంచులను వాడకం,



పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారస్తులు మరియు దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ ఉన్నవాళ్లు ప్రతి సంవత్సరం చేసుకోవాల్సిందిగా అలాగే లేని వాళ్ళు కొత్తగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా తెలియజేయడం వంటి విషయాలపై అవగాహన కలిపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్క నాయక్, వార్డు అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన.. కీచక టీచర్ కు దేహశుద్ధి...!



**క్రైమ్ మిర్రర్ / జూన్ (3)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**కంప్యూటర్ శిక్షణ ఇవ్వాల్సిన ఓ కిచక టీచర్ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణంలో నవాజ్ అనే వ్యక్తి బ్రెయిన్ ట్రీ అనే పేరుతో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నడుపుతున్నాడు. కంప్యూటర్ నేర్చుకోవడానికి వచ్చిన ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని తెలుసుకొని వచ్చిన కుటుంబ సభ్యులు మంగళవారం కంప్యూటర్ ట్రైనర్, యజమాని అయిన నవాజ్ కి దేహశుద్ధి చేసి, అనంతరం వికారాబాద్ పోలీసులకు అప్పగించారు. గతంలో కూడా నవాజ్ ఇలాంటి ఘటనలకు పాల్పడినట్లు తెలుస్తోంది.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం...!

- నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య...!

**క్రైమ్ మిర్రర్ / జూన్ (3)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించనున్నట్లు నవాబ్ పేట్ తహసీల్దార్ బుచ్చయ్య అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని దత్తాపూర్,నవాబ్ పేట్ గ్రామాలల్లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా దత్తాపూర్ గ్రామంలో తహసీల్దార్ బుచ్చయ్య,నవాబ్ పేట్ గ్రామంలో భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ బుచ్చయ్ మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.నవాబ్ పేట్ నుండి 3దత్తాపూర్ నుండి 10 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులంతా అందుబాటులో ఉంటారని కావున రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, వైస్ చైర్మన్ బలవంత రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఆర్ఐలు రంజిత రాణి, రాజు,పంచాయతీ కార్యదర్శులు నవనీత, సువర్ణ,జూనియర్ అసిస్టెంట్స్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఏఎల్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర సాధనలో హెచ్ఏఎల్ కార్మికులు కీలక పాత్ర పోషించారు.
- తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




**బాలానగర్, జూన్ 03 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలుక రాందాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. ముఖ్యంగా కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగరంలో ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నదని అన్నారు. హెచ్ఏఎల్ కార్మికులు నాడు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించడమే కాకుండా ప్రతీ సంవత్సరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం చాలా గర్వంగా ఉందని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, హెచ్ఏఎల్ జనరల్ మేనేజర్ ప్రభల్ మంజూంధార్, చీఫ్ ఆఫ్ డిజైన్స్ నగేష్, హెచ్ఏడబ్ల్యుయూ అధ్యక్షుడు వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వెల్ఫేర్ ఫండ్ మేనేజింగ్ కమిటీ సెక్రటరీ జయశ్రీ, సభ్యులు జోగారావు, రాకేష్, వెంకట రమణ, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, నాయకులు ముత్యపాక సుదర్శన్, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ సిరీస్ ముహూర్తం షాట్ ను కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 03 (క్రైమ్ మిర్రర్) :** కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్ లో చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న నూతన వెబ్ సిరీస్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో గల కనకదుర్గమ్మ టెంపుల్ లో తొలిరోజు షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముహూర్తం షాట్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, వెబ్ సిరీస్ షూటింగ్ ను ప్రారంభించి, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, సత్యనారాయణ, ప్రసాద్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, వెబ్ సిరీస్ యూనిట్ సభ్యులు హీరో పరమేష్, హీరోయిన్ వర్ణిక, కో డైరెక్టర్ మురళీకృష్ణ, దేవకి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ చట్టంతో రైతులకు మేలు

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి వివరించారు. మహేశ్వరం మండలం నందిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా చల్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన విరాసత్ ధ్రువపత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా చల్ల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని, చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో సమస్యలను పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని, రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని, రెవెన్యూ సదస్సులను రైతులు, భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాదయ్య, డిప్యూటీ తాసిల్దార్ నవత, మాజీ సర్పంచ్ దశరథ్, ఆర్ఐ స్వర్ణ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, నాగారం పంచాయతీ సెక్రటరీ, నందిపల్లి గ్రామ అధ్యక్షుడు ఎండి షరీఫ్, గణపురం రాజు, బోర్ర దయాకర్, ఒడ్డుమోని దావీద్, ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం: కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ రైల్వే గేటు వద్ద ఆర్యుబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణం కోసం ఎలక్ట్రికల్ ఆధునీకరణ నిధుల కోసం అంచనా వ్యయం సిద్ధం చేయాలని ఎలక్ట్రికల్ ఎస్సీ ప్రతిమ ను ఉప్పల్లో కలిసి వినతిపత్రం అందజేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎస్సీ ప్రతిమ విద్యుత్ ఆధునీకరణకు అంచనా వ్యయం సిద్ధం చేస్తానని తెలిపారు. అనంతరం రైల్వే టెక్నీషియన్ షేక్ అన్వర్ కలిసి వినతిపత్రం తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మేకల రాము యాదవ్, నర్సింగ్, కిట్టు, కావాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి ఎన్నికల్లో 6 గ్యారంటీ లు, వందల హామీల తో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కడం జరిగిందని మంగళవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సంయుక్త సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి ఆరు నెలలు దాటుతున్న నేటికీ రేషన్ కార్డులు రాక ప్రజలు తినటానికి తిండి లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజా పాలనలో రేషన్ కార్డ్ జాబితాలో పేర్లు వచ్చినప్పటికీ ఇంతవరకు రేషన్ కార్డులు రాకపోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పుడు అధికారుల కు ఫిర్యాదు చేస్తే మీ సేవలో అప్లై చేసుకోమని చెబుతున్నారని అన్నారు. రేషన్ కార్డులు అందించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా 6 గ్యారెంటీలను అమలు చేసి, అర్హులను గుర్తించి రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాచకొండ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి జూపల్లి భేటీ

**రాచకొండ రాచప్ప కమిటీకి వెల్లడించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపుర్,జూన్ 03(క్రైమ్ మిర్రర్):** రాచకొండ పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు భేటీ కానున్నారని రాచకొండ రాచప్ప సమితి సభ్యులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.రాచకొండ సభ్యులు రాచకొండ అభివృద్ధిపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాచకొండ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాచకొండ అభివృద్ధి పట్ల సానుకూలంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన సలహాదారుడు కడారు అంజిరెడ్డి, పుట్టపాక మాజీ సర్పంచ్ మాధవరెడ్డి పాల్గొన్నారు



## జర్నలిస్ట్ రవీందర్ రెడ్డిని పరామర్శించిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా




**ఆత్మకూరు క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆత్మకూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు , జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి తండ్రి నోముల సీత రామ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజు జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

- ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుంది
- చౌటుప్పల్ లో టీఎస్ యుటిఎఫ్ ప్రచార జాతకు ఘన స్వాగతం
- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు: ముక్కర్ల యాదయ్య

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** మన ఊరు మనబడి మన పిల్లల్ని మన ఊరి ప్రభుత్వ బడిలోనే చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రచార జాత వాహనాన్ని భువనగిరి కలెక్టరేట్ లో కలెక్టర్ ఎం హనుమంతరావు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో భాగంగా ప్రచార జాత వాహనం ద్వారా చౌటుప్పల్ మండలంలోని జై కేసారం, తంగడపల్లి, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో నిర్వహించారు. భువనగిరి జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ప్రచార జాతకు చౌటుప్పల్ ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు కార్యక్రమం రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ బడులలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, ఉచిత భోజన సౌకర్యం, డిజిటల్ తరగతి బోధన, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, ల్యాబ్ వంటి సౌకర్యాలు విద్యార్థులకు అందించబడతాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బడులలో పదో



తరగతిలో వంద శాతం ఫలితాలను సాధించాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవాజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉన్నత స్థితికి తోడ్పడాలని కోరారు. సామాజిక, ఆర్థిక అంతరాలు లేని విద్యను ప్రజలు కోరుకోవాలని ప్రభుత్వ బడులను పరిరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదును పెంచి పాఠశాలలను పరిరక్షించుకుందామని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మమత, జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, ఆదర్శ పాఠశాలల ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా కార్యదర్శులు సుధర్మారెడ్డి, కంచి రవికుమార్, వెంకట్ రెడ్డి, బండా నర్సిరెడ్డి, దొడ్డి రవి, గోపికృష్ణ, మంకాల కుమార్ స్వామి, నీలం శేఖర్, మధుబాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జగన్, మండల కోశాధికారి షరీఫ్, తంగడపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, నాయకులు గోశిక కరుణాకర్, ప్రజాసంఘాల నాయకులు బత్తుల దశరథ, కృష్ణయ్య, డివైఎఫ్ఐ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సదస్సులు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి సదస్సు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ ఎస్ హరికృష్ణ అన్నారు మంగళవారం బ్రాహ్మణపల్లి వంగాల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూభారతి సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల కోసమే విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు కార్యక్రమానికి మంచి స్పందన ఉందని రైతులు తమ సమస్యలను తెలియజేస్తున్నారని మేము ఇచ్చే దరఖాస్తు ఫారం నింపి మీ దగ్గర ఉన్న దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిపినట్లైతే పూర్తి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు ముఖ్యంగా చనిపోయిన వారి స్థిర చరస్తులు కలిగి ఉన్న రైతులు సర్వేనెంబర్ ప్రకారంగా ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న చేసుకోవాలన్నారు పెండింగ్ లో ఇతర సమస్యలు ఏవి ఉన్నా కూడా ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లయితే విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు ఇందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో నుండి 106 దరఖాస్తులు రాగ వంగాల గ్రామంలో నుండి 31 దరఖాస్తులు వచ్చినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నీలిమ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ఐ అనసూర్య కృష్ణ నాగార్జున ఎల్లయ్య యాదగిరి మాధవి ఉమా వెంకన్న యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కడవరకు కమ్యూనిస్టు అభిమానిగా పని చేసిన మాదరబోయిన పిచ్చమ్మను సిపిఎం నాయకులు మరువలేరని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ సభ్యులు మాదరబోయిన వెంకన్న తల్లి పిచ్చమ్మ సంతాప సభ జరిపారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని పిచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కొడుకు వెంకన్న ను సిపిఎం మండల నాయకులుగా తయారు చేయటంలో పిచ్చమ్మ పాత్ర కీలకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహా, చిర్రబోయిన గట్టయ్య,రుద్రారపు పెద్దులు,లోడె విష్ణుమూర్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

